క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలో బుధవారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏడీఈ నవీద్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ లైన్‌కు అడ్డుగా ఉన్న చెట్లను తొలగిస్తున్నందున ప్రకాశంబజార్, కోర్టు ఏరియా, రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఏరియా, మున్సిపాలిటీ ప్రాంతం, జెడ్పీ ఆఫీస్ ప్రాంతం, పద్మావతికాలనీ, క్రాంతినగర్, రామ్‌నగర్, మిర్యాలగూడ రోడ్డులలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలో ఈ నెల 30 నుంచి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ అభయాంజనేయ ఆలయ 14 వ వార్షికోత్సవ ప్రచార కరపత్రాలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షుడు గజ్జల సూర్యప్రకాష్‌రావు, ప్రతినిధులు వీరవెల్లి రఘునాథ్, చందా కృష్ణయ్య, గర్రె శ్రీనివాసులు, కందాల నారాయణరెడ్డి, పబ్బతి వెంకన్న, శివకోటి ఆంజనేయులు, బచ్చు హనుమంతు పాల్గొన్నారు.

రామకృష్ణకు డాక్టరేట్



రామగిరి (నల్లగొండ): నల్లగొండకు చెందిన ఉపాధ్యాయుడు కనకటి రామకృష్ణకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. డాక్టర్ దాశరథుల నరసయ్య పర్యవేక్షణలో నల్లగొండ జిల్లా అభ్యుదయ సాహిత్యం అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం రామకృష్ణకు డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా రామకృష్ణను నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ తండుకృష్ణ కౌండిన్య, సృజన సాహితీ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ మండల స్వామి, మాదగాని శంకరయ్య, డాక్టర్ టంగుటూరి సైదులు, బండారు శంకర్ తదితరులు అభినందించారు.

సామాజిక తనిఖీ పక్కాగా చేపట్టాలి

కేతేపల్లి: సామాజిక తనిఖీని పక్కాగా చేపట్టాలని ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు అన్నారు. ఉపాధిహామీ సిబ్బంది, తనిఖీ బృందాల సభ్యులతో మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో 13వ విడత సామాజిక తనిఖీపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది నుంచి కూలీలు చేసిన పనులను మూడు రోజుల పాటు ఆడిటింగ్ బృందాలు తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఎంపీఓ నాగలక్ష్మి, ఏపీఓ సురేందర్, ఈసీ లక్ష్మి,ఎస్ఆర్పీ కాశయ్య, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పానుగుళ్ళ వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.35 వేలు సేకరించి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహగౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాచకొండ కృష్ణయ్య, కోయగూర నర్సింహ, మహ్మద్ వాజీద్, బీమిడి చినవెంకట్ రెడ్డి, గోపగోని నర్సింహ, భిక్షపతి, రవీందర్, సత్తయ్య, నమ్ముల అనిల్ పాల్గొన్నారు.

చిన్నకాపర్తిలో..

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మెట్టు రాకేష్ పక్షవాతంతో బాధపడుతున్నాడు. దీంతో ఆ గ్రామంలోని శ్రీరామాంజనేయస్వామి లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు మంగళవారం రాకేష్‌ను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు లోడే సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మెట్టు నరేందర్, అచ్చయ్య, దుర్గయ్య, మల్లేష్, పాకాల నాగరాజు, గాలయ్య, ఈరమల్ల ముత్యాలు, మెట్టు వెంకన్న పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల పరిధిలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన కొత్త వెంకటయ్యగౌడ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ ద్వారా రూ.20వేలు అందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, అశోక్‌రెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్, ముత్యాలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అనసూయకు నివాళి

చిట్యాల: మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి, మోహన్‌రెడ్డిల తల్లి అనసూయ (92) అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు సందర్శించి నివాళులర్పించా రు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, జడల ఆదిమల్లయ్య, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, జిట్ట నగేష్, నారబోయిన శ్రీనివాసులు నివాళులర్పించారు.

ప్రమాదకరంగా అప్రోచ్ రోడ్లు



రెయిలింగ్ లేకుండా ప్రమాదకరంగా ఉన్న మూసీ నది బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు



సుమారు 6 మీటర్ల ఎత్తులో ఉన్న అప్రోచ్ రోడ్డు

- మూసీ బ్రిడ్జికి ఇరువైపులా సుమారు 6 మీటర్ల ఎత్తులో నిర్మాణం
- రెయిలింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రయాణికులు

శాలిగౌరారం: మండలంలోని గురుజాల, అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామాల మధ్య మూసీనదిపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్లు అత్యంత ప్రమాదకరంగా మారాయి. అప్రోచ్ రోడ్లను సుమారు 6 మీటర్ల ఎత్తులో నిర్మించారు. రోడ్లకిరువైపుల ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో బ్రిడ్జి పైనుంచి రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు.

రూ.23.60 కోట్ల వ్యయంతో నిర్మాణం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని శాలిగౌరారం మండలం గురుజాల, అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామాల మధ్య మూసీనదిపై బ్రిడ్జి నిర్మాణానికి 2017లో నాటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆర్‌అండ్‌బీ నిధుల నుంచి రూ.23.60 కోట్ల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జి, అప్రోచ్ రోడ్లను నిర్మించారు. బ్రిడ్జి నిర్మాణ పనులకు నాటి రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, విద్యుత్ శాఖమంత్రి జగదీష్‌రెడ్డి 19 ఏప్రిల్ 2017న శంకుస్థాపన చేశారు. రూ.18 కోట్ల వ్యయంతో 500 మీటర్ల పొడవు హైలెవల్ బ్రిడ్జి తోపాటూ రూ.5.60 కోట్ల వ్యయంతో బ్రిడ్జికి ఇరువైపులా సుమారు 1.50 కిలోమీటర్ల పొడవు అప్రోచ్ డబుల్ లైన్ రోడ్లు నిర్మించారు. 25 సెప్టెంబర్ 2023న అప్పటి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ బ్రిడ్జి, అప్రోచ్ రోడ్లను ప్రారంభించారు.

కనిపించని ప్రమాద నివారణ చర్యలు

మూసీ నదిపై నిర్మించిన బ్రిడ్జి అప్రోచ్ రోడ్లవెంట ప్రమాద నివారణ చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు నిండు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా రోడ్ల నిర్మాణంలో 2.5 మీటర్ల ఎత్తుకంటే ఎక్కువ ఎత్తులో రోడ్లు నిర్మిచినట్లయితే రోడ్డు సేఫ్టీ చర్యలు తీసుకుంటారు. మూసీనది బ్రిడ్జి వద్ద అప్రోచ్ రోడ్ల ఎత్తు 6 మీటర్లు. అయినప్పటికీ ఇక్కడ ఎలాంటి ప్రమాద నివారణ చేర్యలు చేపట్టలేదు. ఒకవేళ ఏదైనా వాహనం అదుపుతప్పి రోడ్డుకిందకు పడిపోతే ఇక అంతే సంగతులు.

పెరిగిన రాకపోకలు

మూసీనదిపై గురుజాల–మానాయికుంట గ్రామాల మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తికావడంతో నల్లగొండ, యాదాద్రిభువనగిరి, సూర్యాపేట, జనగామ, ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రజలకు మూసీనదిపై ప్రయాణ కష్టాలు తీరడంతో పాటూ దూరభారం తగ్గింది. శాలిగౌరారం మండల ప్రజలతో పాటూ నల్లగొండ జిల్లా కేంద్రం నుంచి అడ్డగూడూరు మండల కేంద్రానికి, తిరుమలగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు వెళ్లాలంటే అటు సూర్యాపేట, ఇటు భువనగిరి మీదుగా సుమారు 60 నుంచి 80 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వచ్చేది. ఇప్పుడు గురుజాల–మానాయికుంట బ్రిడ్జి పూర్తికావడంతో దూరం తగ్గడంతో వాహనాల రాకపోకలు పెరిగాయి. ప్రమాదాలు జరగక ముందే రెయిలింగ్ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

రెయిలింగ్ ఏర్పాటు చేయాలి



మూసీనదిపై గురుజాల, మానాయికుంట గ్రామాల మధ్య నిర్మించిన హైలెవల్ బ్రిడ్జికి ఇరువైపులా 6 మీటర్ల ఎత్తులో అప్రోచ్ రోడ్లు నిర్మించారు. కానీ నేటికీ ఆయా రోడ్లకు ఇరువైపులా ఎలాంటి ప్రమాద నివారణ చర్యలు చేపట్టలేదు. అప్రోచ్ రోడ్లకు ఇరువైపులా రెయిలింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి.

– గుండా శ్రీనివాసులు, గురుజాల, శాలిగౌరారం మండలం

ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం

మూసీనదిపై గురుజాల, మానాయికుంట గ్రామాల మధ్య నిర్మించిన బ్రిడ్జికి ఇరువైపులా అప్రోచ్ రోడ్లవెంట ప్రమాద నివారణ చర్యలు చేపడతాం. అప్రోచ్ రోడ్లకు ఇరువైపులా 'డబ్ల్యూ బీమ్ మెటల్ క్రాష్ బ్యారియర్స్'తో పాటూ రోడ్డుపై సెంట్రల్ మార్కింగ్, సూచిక బోర్డులు, రంబుల్స్ స్ట్రైప్స్ ఏర్పాటు చేసేందుకు నివేదికలు సిద్ధం చేశాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం.

– షేహనాజ్, ఆర్‌అండ్‌బీ డీఈఈ, రామన్నపేట సబ్ డివిజన్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి సీపీఎం మద్దతు

- సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి



చిట్యాల : మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

చిట్యాల: జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్నందున వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తాము మద్దతు ఇస్తున్నట్లు సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. చిట్యాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులంతా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నాలతో పాటు దొడ్డు రకం వడ్లకు కూడా రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి పరిహారం చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో కౌలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయడంతోపాటు నూతనంగా పంట రుణాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వై.వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం, కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మంగారెడ్డి, అశోక్‌రెడ్డి, రాంరెడ్డి, ఐతరాజు నర్సింహ, పామనగుళ్ల అచ్చాలు, శీలా రాజయ్య పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు బీసీ సంఘం మద్దతు

నల్లగొండ టౌన్: వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి బీసీ కులానికి చెందిన తీన్మార్ మల్లన్నకు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చక్రహరి రామరాజు, నేలపట్ల సత్యనారాయణ తెలిపారు. మంగళవారం నల్లగొండలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బీసీ కుల గణన చేస్తామని ప్రకటించినందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు కంది సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసోజు విశ్వనాథం, ఉపాధ్యక్షుడు కేశబోయిన శంకర్ , ఎల్లంరాజు, చిక్కుల్ల రాములు, ఆదినారాయణ, చొల్లేటి రమేష్ పాల్గొన్నారు.



నల్లగొండ : సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం అశోక్‌గౌడ్

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

నల్లగొండ: నల్లగొండ–వరంగల్–ఖమ్మం నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ కోరారు. మంగళవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ నాంపల్లి నరసింహ, మేడ మోహన్‌రెడ్డి, లింగంపల్లి శ్రీను, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఉమాశంకర్, కన్వీనర్లు నల్లగంటి రాంబాబు, పొన్నం రవీందర్, జిల్లా రమణారావు, పసుపులేటి ప్రసాద్, సత్యనారాయణ, నాంపల్లి భాగ్య పాల్గొన్నారు.

నిరుద్యోగుల పక్షాన కొట్లాడేది బీజేపీనే

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్



నల్లగొండ టూటౌన్ : మాట్లాడుతున్న విఠల్

నల్లగొండ టూటౌన్ : ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పక్షాన కొట్లాడేది బీజేపీ మాత్రమే అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్ అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ఆరు నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల తరువాత కనుమరుగు కావడం తథ్యమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఒక బ్లాక్‌మెయిలర్ అని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రశ్నించే గొంతుక బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రబారీ బస్వాపురం లక్ష్మీనర్సయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పోతెపాక సాంబయ్య, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

నాంపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి కోరారు. నాంపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దాజపల్లి నర్సింహ, సతీష్, చలమల కాంతారెడ్డి, కామిశెట్టి శ్రీనివాస్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ



నల్లగొండ : రాజీవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చిట్యాల : గుండ్రాంపల్లిలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ: సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ అని మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యతో కలిసి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేయడంతో పాటు ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొజ్జ శంకర్, జూలకంటి సైదిరెడ్డి, కన్నారావు, దుబ్బ మధు, గురిజ వెంకన్న, పిల్లి రమేష్‌యాదవ్, నల్లగొండ అశోక్, గోగుల గణేష్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, మామిడి కార్తీక్, నాగేశ్వరరావు, కంచర్ల ఆనంద్‌రెడ్డి, జహంగీర్, బైరు ప్రసాద్, జావిద్, వనపర్తి రామ్, సర్వర్, అజ్జు, సాయిరాం పాల్గొన్నారు.

చిట్యాల మండలంలో..

చిట్యాల: మండలంలోని చిట్యాల, గుండ్రాంపల్లి గ్రామాల్లో భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్, ఎంపీటీసీ దుబ్బ పద్మ కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ బండ కృష్ణయ్య, బండ లింగస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, గోపగోని నర్సింహ, చెరుకు రామలింగం, బుస్సు మధు, బడె రవి, రెడపాక యాదయ్య, చెరుకు స్వామి పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, అన్నెబోయిన సుధాకర్, గూని వెంకటయ్య, షేక్ ఇంతియాజ్, చింత ధనుంజయ్య, శ్రీను, కృష్ణ, సైదులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు : మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని చండూరు మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మునుగోడు మండలంలో..

మునుగోడు: రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మునుగోడులోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి యాదయ్యగౌడ్, చెరుపల్లి వెంకన్న, నకరకంటి యాదయ్య, నడిపల్లి యాదయ్య, జక్కలి శ్రీను, మాదగోని రాజేష్‌గౌడ్, కుంభం చెన్నారెడ్డి, మాదగోని దేవలోకం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ మండలంలో..

మర్రిగూడ : రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, నాంపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బేత వెంకటేష్‌యాదవ్, మాస చంద్రశేఖర్, రమావత్ శ్రీనునాయక్, జమ్ముల వెంకటేష్‌గౌడ్, రావుల రాములుగౌడ్, సిరిపంగి శ్రీనివాస్, వర్కాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి



ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడుతున్న దైవజ్ఞ శర్మ

మునుగోడు: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత, దైవప్రార్థన అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక వేత్త, సరస్వతి ఉపాసకులు శ్రీ దైవజ్ఞ శర్మ సూచించారు. మండలంలోని కోతులారం గ్రామంలో గల కేదారేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన శివపార్వతుల కల్యాణానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కోతులారం గ్రామంలో కోట్ల రూపాయలు వెచ్చించి అతి పెద్ద ఆలయం నిర్మించడం హర్షనీయమన్నారు. అందుకు కృషి చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం భక్తులకు ఆ గ్రామానికి చెందిన కందుల నర్సింహగౌడ్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

రామగిరి(నల్లగొండ): నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు. మంగళవారం తిప్పర్తిలో విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్‌పై తయారీ, గడువు తేదీలను చూసుకోవాలన్నారు. లూజ్ విత్తనాలను కొనుగోలు చేయవద్దని, ఎవరైనా అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఓలు ఎస్.శ్రీనివాస్, డి.స్టెఫీగ్రాఫ్, బి.కనకదుర్గ, తిప్పర్తి ఏఓ బి.సన్నీరాజ్, ఏఈఓలు సంతోషి, లక్ష్మీనారాయణ, గోపి, రజిత పాల్గొన్నారు.

విత్తన విక్రయ దుకాణాల్లో తనిఖీలు

కేతేపల్లి: ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను మాత్రమే విక్రయించాలని కేతేపల్లి ఏఓ బి.పురుషోత్తం అన్నారు. కేతేపల్లిలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా దుకాణాల్లో ఎరువులు, విత్తనాల నిల్వలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలను ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జెడ్పీటీసీపై కేసు నమోదు

కట్టంగూర్ : చిట్టి డబ్బులు ఎత్తుకున్న మహిళను మోసం చేసిన కట్టంగూర్ జెడ్పీటీసీ తరాల బలరాములుపై స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన తరాల మంగ అనే మహిళ జెడ్పీటీసీ బలరాములు వద్ద 2014 సంవత్సరంలో చిట్టి ప్రారంభించి ఎత్తుకుంది. చిట్టి డబ్బులు జెడ్పీటీసీ రూ.3.38 లక్షలు ఇవ్వాల్సి ఉండడంతో ష్యూరిటీగా మంగకు చెందిన సర్వే నంబర్ 348బై1లో గల ఎకరం ఐదు గుంటల వ్యవసాయ భూమిని ఏజీపీఏ రిజిస్ట్రేషన్ చేయించుకొని డబ్బులు ఇచ్చాడు. చిట్టి డబ్బులు వాయిదాలు పూర్తయిన తర్వాత ఏజీపీఏ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను రద్దు చేస్తాననే ఒప్పందంతో డబ్బులను మంగకు చెల్లించాడు. కాగా మంగ వాయిదాలు పూర్తిగా చెల్లించినా భూమిని తిరిగి రిజిస్ట్రేషన్ చేయకుండా జెడ్పీటీసీ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తెలిపారు. ఆ భూమిని బలరాములు తన భార్య పేరు మీద మార్పిడి చేసుకొని తనను మోసం చేశాడని మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు.

నేటి నుంచి ఉత్సవాలు

చిట్యాల: పట్టణ శివారులోని శ్రీ బాలనర్సింహస్వామి ఆలయ వార్షిక కల్యాణోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కాకులారపు బొర్రారెడ్డితెలిపారు. బుధవారం గణపతి పూజ, స్వస్తివాచనం, గురువారం ఉత్సవమూర్తులకు అభిషేకం, ఎదుర్కోళ్లు, కల్యాణోత్సవం నిర్వహించనున్నామన్నారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



రైతులకు భూసార పరీక్ష పత్రాలు అందజేస్తున్న ఏడీఏ ఎల్లయ్య

మునుగోడు: ప్రతి రైతు తమ వ్యవసాయ భూములకు భూసార పరీక్షలు చేయించుకుని దాని ఆధారంగా అనువైన పంటలను సాగు చేసుకోవాలని ఏడీఏ ఎల్లయ్య సూచించారు. మండలంలోని పులిపలుపుల క్లస్టర్ పరిధిలో పలువురు రైతులు ఇటీవల భూసార పరీక్షలకు మట్టి నమూనాలు అందించగా.. అధికారులు పరీక్షలు చేసి మంగళవారం పరీక్ష పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఎల్లయ్య పాల్గొని మాట్లాడుతూ ఏ భూమిలో ఏ పంట అధిక దిగుబడి వస్తుంది, అందుకు ఎరువులు ఎంత మోతాదులో వేయాలనేది భూసార పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. రైతులు తమ భూమి మట్టి నమూనాలను వ్యవసాయ కార్యాలయంలో అందజేస్తే వారం రోజుల్లో ఉచితంగా పరీక్షలు చేసి పత్రాలు అందజేస్తామన్నారు. భూసార పరీక్షలు చేయకుండా పంటలు సాగుచేస్తే నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ నర్సింహ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నరసింహస్వామి జయంతి



పూజలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని పానగల్లు శంకర గోశాలలో శ్రీ ప్రహ్లాద వరద లక్ష్మీ నరసింహస్వామి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అభిషేకం, పుష్పార్చన, లక్ష్మీ నరసింహ సహస్రనామ పారాయణాలు, సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం పూజలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్, కార్యదర్శి రామాంజనేయులు, భాస్కర్‌రెడ్డి, డాక్టర్ హిమవంత్‌రెడ్డి, రాంరెడ్డి, సురేష్, సంధ్యారాణి, రమాదేవి, ఆలయ అర్చకులు ఫణీంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

శాలిగౌరారం: నల్లగొండ–వరంగల్–ఖమ్మం నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, చాడ హరీష్‌రెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, దాసరి వెంకన్న, చిరబోయిన శ్రీను, మామిడి రమేశ్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటాం



కొంపల్లి గ్రామంలోని పెద్ద చెరువులో మట్టి తవ్విన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

మునుగోడు: ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులు, కుంటల్లో మట్టిని తవ్వి సరఫరా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎం.నరేందర్ హెచ్చరించారు. కొంతకాలంగా మండలంలోని వివిధ గ్రామాల చెరువుల్లో మట్టిని కొందరు వ్యాపారులు టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. దీంతో మంగళవారం సాక్షి దినపత్రికలో అనుమతుల్లేకుండా మట్టి తరలింపు అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన కలెక్టర్ హరిచందన వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాలని తహసీల్దార్, ఐబీ అధికారులను ఆదేశించారు. మంగళవారం అధికారులు కొంపల్లి గ్రామంలోని చెరువును పరిశీలించగా కొందరు అక్రమార్కులు మట్టిని తరలించినట్లు గుర్తించారు. వారి వివరాలు సేకరించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఐబీ డీఈ ప్రేమ్‌కుమార్, జేఈ సిద్ధార్థ తదితరులు ఉన్నారు.